17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,1 ఫిబ్రవరి 2024

పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

2024 -25 వార్షిక రుణ ప్రణాళిక రూ.16,243 కోట్లు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లాకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్‌ను నాబార్డ్ డిడియం టి అనిల్ కాంత్ రూపొందించిన ఏలూరు జిల్లా పిఎల్‌పి ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ జిల్లా ప్రగతికి సహకరించాలన్నారు.ఈ ప్రణాళికలో ప్రాధాన్యత రంగానికి మొత్తం ప్రాజెక్షన్ రూ.16,243 కోట్లతో రూపొందించగా 2024-25లో మొత్తం వ్యవసాయ అంచన రూ.11,273 కోట్లతో రూపొందించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ వెజ్జువెంకటేశ్వర్‌రావు, సభ్యులు చిట్టూరి వెంకటేశ్వరరావు,నాబార్డు డిడిఎం టి.అనిల్ కాంత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, డిడి హార్టికల్చర్

డిడి రామమోహన్ , ఎల్‌డిఎం డి.నీలాద్రి పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, డిసిఓ ఎన్.మిల్టన్, డిడి కెఎస్ వి నాగలింగాచార్యులు, మైక్రోఇరిగేషన్ పిడి పివిఎస్ రవికుమార్, సెరీకల్చర్ డిడి దిరిశాలవాణి, మార్కెఫెడ్ ఎడి సిహెచ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే వరకు వారం వారం సమావేశం

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలువుంటే 4,5 రోజుల్లో తెలియజేయాలని రాజకీయ పక్షాల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లారెవిన్యూఅధికారి ఎం.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రమాదేవి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డి.రత్నబాబు (బిఎస్పీ),నెరుసునెలరాజ(బిజెపి),పి.ఆదిశేషు(సిపిఎం), ఎస్.బాబూ ప్రసాద్(కాంగ్రేస్),ఆర్.సత్యనారాయణ(ఆమ్‌ఆద్మీ),పాలి ప్రసాద్(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చివరి నిమిషం వరకు వేచిచూడకుండా బూత్ లెవల్ ఏజెంట్లతో తుది ఓటర్ల జాబితాతో ఆయా ఇళ్లను సందర్శించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఇప్పటికే మీడియాలో ప్రచురితమవు తున్న అంశాలను పరిగణలోకి తీసుకోని వాటిని పరిశీలించిన పిమ్మట అవసరమైన చోట సంబంధిత అర్హులైన ఓటర్లతో ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో ఈనెల 31కి 16,24,471 మంది ఓటర్లుగా నమోదైయున్నారన్నారు. తుది ఓటర్ల ప్రచురణ అనంతరం 1957 ఓటర్ల ఫొటోల్లో నాణ్యత, 1869 మరణించిన ఓటర్లు, 675 డూప్లికేట్లు సంబంధించి గుర్తించి వాటిపై సంబంధించిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.కొత్త ఓటర్ల నమోదుకు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తులు అందుతున్నాయని అలా ఫారం-6 కింద 5,652, ఫారం-7 కింద 7,295, ఫారం-8 కింద 5,428 మొత్తం 18,375 దరఖాస్తులు రాగా వాటిలో ఇంతవరకు 6564 పరిష్కరించగా మరో 11,537 పరిశీలనలో ఉన్నాయన్నారు. 274 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయన్నారు.రానున్న నాలుగు రోజుల్లో తుది ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేస్తే సప్లిమెంట్ ఓటర్ల జాబితాలో పొందుపరిచేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేవరకు రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఓటర్ల జాబితా తదితర అంశాలపై వారం వారం సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి - జనసేన కూటమి విజయకేతనం

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, మాజీ ఎంపీ మాగంటి బాబు

కైకలూరు,మేజర్‌న్యూస్ : మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి, బికేయం నాని ఆధ్వర్యంలో జయహో బిసి బహిరంగ సభను ఏర్పాటు చేసినారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రికొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కైకలూరు ఏలూరు రోడ్డు దగ్గర నుండి ర్యాలీగా సభా ప్రాంగణముకు చేరుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.సభఅధ్యక్షురాలు విజయ లక్ష్మి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి బీసీలకు అన్యాయం చేయటమే కాకుండా పలనాడులో చంద్రయ్య అనే వ్యక్తిని పొట్టన పెట్టుకుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే టిడిపి పథకాలు అమల్లోకి వస్తాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన జెండాని ఎగరవేసే విధంగా బీసీలు కృషి చేయాలని తెలిపారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు వచ్చాకే బీసీలకు సరైన గుర్తింపు వచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కావాలని కక్ష సాధింపులకు టిడిపి నాయకులు అరెస్టు చేయించిందని తెలిపారు. ప్రధానంగాతెలుగుదేశంప్రభుత్వం హయాంలో కొల్లేరుం 5.కాంటూరును 3.కాంటూరుకుకుదించే విధంగా టిడిపి హయాంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఘనత టిడిపికి దక్కిందని తెలియజేశారు. మాజీ ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్కసారికి అవకాశం ఇవ్వమని అడిగారు. రెండవసారి ఇక లేదు అని ఎద్దేవా చేశారు. కైకలూరు నియోజకవర్గానికి ఇన్చార్జిలేక పోయినాకార్యక్రమాలుబాగా నిర్వహిస్తు న్నారని ఆయన కితాబు ఇచ్చారు. ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి గెలిపించాలనిఆయనకోరారు.మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ముందు నుండి బీసీలు తెలుగుదేశం పార్టీ అండగా ఉందని, జగన్మోహన్ రెడ్డి బీసీలపై అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ పెట్టమని చెప్పారు. ఎవరికైనాఒక్కరూపాయి వచ్చినదా అని ప్రశ్నించారు. గ్రామాల్లో సబ్ ప్లాన్ నిధులు లేవు నిరుద్యోగుల్ని విదేశాలకి పంపించిన ఘనత టిడిపికే దక్కిందని అన్నారు. ఈ రెడ్డి పరిపాలనలో జరిగిన హత్యలు వందలాది మందిని పొట్టన పెట్టుకున్నా రు.ఇటీవలకాలంలో మత్స్య కారున్ని పలు రకాలు ఇబ్బందులు పెడితే అతను బాధలుతట్టుకోలేకనదిలోదూకిఆత్మహత్యచేసుకున్న సంఘటనలు కూడా ఉన్నవి, ప్రధానంగా కైకలూరు ప్రాంతంలో తామరకొల్లు మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీదేవిపై పలు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిన సంఘటనలు ఉన్నవి అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించిన నేపథ్యంలో ఆయన కోసం విదేశాల్లో ఉన్న వ్యక్తులు రోడ్డుపైకి వస్తే ఆందోళన చేశారు. అదే చంద్రబాబు నాయుడు గొప్పతనం అన్నారు. ఈ ప్రాంతంలో కొల్లేరు సమస్యపై మేమందరం పోరాటం చేసి o3 కాంటూర్ కి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భారీబహిరంగ సభకు చంద్రబాబునాయుడు విచ్చేయుచున్నారు.కాబట్టిఆసభనుమీరందరూ జయప్రదంచేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తిన సభ్యులు

నర్సాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోమలు, కుక్కలు, డ్రైనేజీ సమస్య, పనులు పూర్తికాక పోవటం తదితర విషయాలపై కౌన్సిల్ సభ్యులు సాధారణసమావేశంలో ధ్వజమెత్తారు. మున్సిపల్ సాధారణ సమావేశంబుధవారం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధ్యక్షతన ప్రారంభమైంది. ఎజెండా సదవకముందే అనవసరమైన పనులకు నిధులు పెద్ద మొత్తంలో కేటాయిస్తున్నారు ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ అన్నారు. వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, మున్సిపల్ సాధారణ నిధుల నుండి ఎందుకు ఖర్చు చేశారు అని అడిగారు. వివిధ రకాల ప్రభుత్వ మీటింగులకు 15 లక్షల కేటాయించటం సరైనది కాదని, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. పట్టణంలోని టైలర్ హై స్కూల్ ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, దీనివల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని వనం రెడ్డి శ్రీనివాస్ అన్నారు. మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన డ్రైనేజీ పనులు ఎందుకు పూర్తి కాలేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాలపై వెంటనే కాంట్రాక్టర్ ను పిలిపించి పనిచేయని వారిపై చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధికారుల నాదేశించారు. కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు వివరణ ఇస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు పూర్తవుతున్నాయని, మున్సిపల్ సాధారణ నిధుల నుండి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదని అన్నారు. నిబంధన ప్రకారం పనులు చేయని వారి పేర్లు బ్లాక్ లిస్టులో పెడతామని కమిషనర్ తెలిపారు. వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, బొంతు రాజశేఖర్, వై కే ఎస్ తదితరులు మాట్లాడారు. గతంలో చైర్పర్సన్ గా పని చేసిన బొంతు పద్మజా విగ్రహాన్ని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని అనుమతినివ్వాలని కామన నాగిని కోరారు. మంచినీటి చెరువు నిర్మాణం చేసిన చెరుకూరి లక్ష్మణరావు విగ్రహాన్ని ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అనుమ తినివ్వాలని వారి కుటుంబ సభ్యులు కోరారు. పలు సమస్య లపై కౌన్సిలర్లు అడిగినప్రశ్నలకు డిఈ,ఏఈ సమాధానం ఇచ్చారు.

వైభవోపేతంగా అన్నవరం సత్యదేవుని సామూహిక వ్రతాలు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్ నిర్వహణలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారధ్యంలో తాడేపల్లిగూడెంలో ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా బుధవారం అన్నవరం సత్యదేవుని సామూహిక వ్రతాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 2000 జంటలకు పైగా ఈ వ్రతాలలో పాల్గొన్నారు. వేల మంది ప్రత్యక్షంగా అన్నవరం సత్యదేవుని సామూ హిక వ్రతాలలో హాజరయ్యారు. బుధవారం అన్నవరం సత్యదేవుని సామూహిక వ్రతాలు జరిగాయి. బలుసులమ్మ గుడి వద్ద సత్యదేవుని వ్రతానికి అవసరమైన ఏర్పాట్లు చేసి పూజా సామాగ్రిని అన్నవరం దేవస్థానమే భక్తులకు ఉచితంగా అందజేసింది. అన్నవరం ప్రసాదాన్ని కూడా పంపిణీ చేశారు. డిప్యూటీ సీఎం, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతీమణి సౌధనీ కుమారి, తనయుడు కొట్టు విశాల్ సత్యదేవుని వ్రతాల్లో పాల్గొన్నారు. ప్రఖ్యాత వేద పండితులు, అర్చక అకాడమీ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితులు, అర్చక స్వాములు ఈ వ్రతాలు నిర్వహించారు. ఈ వ్రతాలలో అన్నవరం దేవస్థానం డైరెక్టర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ఆంధ్రా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా క్రీడలు

- పభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం,మేజర్‌న్యూస్: స్థానిక ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర జిల్లా జిల్లాస్థాయి పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో చిన్న,చిన్న దేశాలైన చైనా,జపాన్ వంటివి బంగారు పతకాలు సాధిస్తున్నాయని, క్రీడల్లో ఆంధ్రా ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో డిసెంబర్ 26, 2023 నుండి జనవరి 2 వరకు గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ స్థాయిలలో నిర్వహించిన పోటీలలో 5,350 టీములు పోటీ పడటం జరిగిందని, ఆయా టీమ్ లలో గెలుపొందిన జట్లను ఎంపిక చేసి జిల్లా పోటీలకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో బాగా ఆడి రాష్ట్రంలో జిల్లాకు మంచిపేరుతేవాలని ఆకాంక్షించారు క్రికెట్, బ్యాట్మెంటన్, వాలీబాల్, కోకో, కబాడీ ఐదు క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి,ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు,డియల్డివో ఏవి అప్పారావు,తహశీల్దారు వై రవికుమార్,పురపాలక సంఘ కమీషనరు యం శ్యామల,యస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల డైరెక్టరు డా.యం జగపతిరాజు, డియన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటు గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), ఏయంసి చైర్మన్ కోటిపల్లి బాబు,యంపిపి పేరిచర్ల విజయ నరసింహా రాజు, డియస్డివో యం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

5న జరిగే సభా ప్రాంగణాన్ని పరిశీలించిన టిడిపి నేతలు

ఏలూరు/చింతలపూడి,మేజర్‌న్యూస్ :మాజీ ఎంపీ కార్యాలయంలో బుధవారం చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఫిబ్రవరి 5వ తేదీన జరిగే రాకదలిరా సభ ఏర్పాట్లగురించి పార్లమెంట్ మాజీ సభ్యులు మాగంటి బాబు మాట్లాడారు.
అనంతరం సభాస్థలం,హెలిప్యాడ్ స్థలాన్ని గన్ని ఆంజనేయులు, చింతమనేని ప్రభాకర్,ఘంటా మురళీ,జోన్ 2కోఆర్డినేటర్ మందలపు రవి,బొరగం శ్రీను,ముత్తా రెడ్డి,కోళ్ళ నాగేశ్వరరావు తదితరులతో కలిసి పరిశీలించారు.

లక్ష్మీపురం గ్రావెల్ త్రవ్వకాల వద్ద టిడిపి -వైసిపి వర్గాల మధ్య ఘర్షణ

- ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి నేతలకు పరామర్శలు

పెదవేగి మేజర్‌న్యూస్ :పెదవేగి మండలం లక్ష్మీపురం వద్ద యధేచ్ఛగా జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను తన అనుచరులతో కలిసి అడ్డుకున్న దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అడ్డుకోవడంతో తీవ్రఉద్రిక్తత ఏర్పడింది.చింతమనేని రాకతో లోడింగ్ పాయింట్ వద్దే టిప్పర్లు, జేసిబిలు వదిలి పరారైన గ్రావెల్ మాఫియా అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై ఆర్డీవోకు సమాచారం ఇచ్చి చర్యలు తీసుకోవాలని చెప్పి వెళ్లిన చింతమనేని ప్రభాకర్ ఘటనా ప్రాంతానికి చేరుకున్న పెదవేగి ఎస్సై స్వామి, రెవెన్యూ శాఖ సిబ్బంది-వివరాలు నమోదు చింతమనేని వెళ్లిపోయారు అని సమాచారం అందుకున్న వెంటనే ఒక్కసారిగా దూసుకొచ్చిన సుమారు 300మంది వైసిపి గూండాలు-పోలీసులు వివరాలు నమోదు చేస్తూ ఉండగానే దాడులు పోలీస్ సమక్షంలోనే ఘటనా ప్రాంతంలో ఉన్న టీడీపీ నాయకులు, చింతమనేని అనుచరులపై కర్రలు, రాడ్లతో పైశాచిక దాడి టిడిపి సీనియర్ నాయకులుతాతా సత్యనారాయణ సహా పలువురు నాయకులు పై కర్రలు తో మూకుమ్మడి దాడి-కార్లు ధ్వంసం-దాడిని తీవ్రంగా ప్రతిఘటించిన టిడిపి నాయకులు, చింతమనేని అనుచరులు దాదాపు గంటన్నర పైగా సాగిన వైసిపి రావణ కాష్ఠం కనీసం పోలీసులు స్పందించలేదని ఆరోపించారు.

వైసిపి దాడిలో గాయపడిన టిడిపి నాయకులను ఆసుపత్రిలో ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు.క్రిటికల్ ఐసియూలో చికిత్స పొందుతున్న మధు, సహా గాయపడిన పలువురు టిడిపి నాయకులకు పరామర్శ మెరుగైన వైద్యం అందించాలంటూ డాక్టర్ల బృందానికి సూచన హాస్పిటల్ వద్దకు భారీగా చేరుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘటనలో పలువురు పోలీసుల పాత్రపై అనుమానాలు వ్యక్తం చేశారు. వైసిపి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పర్యవేక్షణలో దాడి జరిగిందని టిడిపి నాయకులు ఆరోపించారు.

బీసీల ద్రోహి జగన్‌ను తరిమికొట్టండి

- ఎమ్మెల్యే నిమ్మల

పోడూరు, మేజర్‌న్యూస్: మండలం పెనుమదం గ్రామంలో జరిగిన జయహో బీసీ సభలో ఆయన మాట్లాడారు.జగన్ ప్రభుత్వంలో బీసీలు అన్ని రకాలుగా దగా పడ్డారని,మోసపోయారని అన్నారు. ముఖ్యంగా బీసీలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులకు విదేశీ విద్య పేరుతో రూ 20 లక్షలుఉచితంగా అందించే పథకాన్ని టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు అమలు జరిపితే జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి సబ్సిడీ రుణాలను, చేతివృత్తులు కులవృత్తి వారికి లబ్ధి చేకూర్చే ఆదరణ పథకం లను రద్దు చేసిందన్నారు.బీసీలకు మేలు అంటూ జరిగితే టిడిపి పాలనలో మాత్రమేనని ఉదాహరణలతో ఎమ్మెల్యే రామానాయుడు వివరించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్ బీసీలకు చేసింది ఏమీ లేదని, ఇప్పుడు ఎన్నికల సమయంలో నా బీసీ నా బీసీ అంటూ రెండోసారి మోసం చేయడానికి వస్తున్నాడని ఆరోపించారు. పెద్ద సంఖ్యలో బీసీలు మరీ ముఖ్యంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు,మాజీ ఎమ్మెల్సీ రామ మోహన్ లను సత్కరించారు. సభలో టిడిపి పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ మంత్రి పితాని తనయుడు వెంకట్, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జిల్లా రైతు కమిటీ ప్రధాన కార్యదర్శి రాచకొండ విశ్వనాథం, సర్పంచ్ తానేటి బాబురావు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ గవరయ్య, గ్రామ టిడిపి అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

లోపాలు లేకుండా కులగణన జరగాలి

డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

పెదపాడు,మేజర్‌న్యూస్ : పవిత్రమైన ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యక్ర మాన్ని చేపట్టిందని ఎటువంటి పొరపాట్లు లేకుండా క్షేత్రస్థాయి సిబ్బంది వివరాలు నమోదు చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి,దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.ఉట్లూరు గ్రామ సచివాలయం పరిధిలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ఇంటింటికి తిరిగి కులగణన నమోదు ప్రక్రియ పరిశీలించారు.కులగణన నమోదు ప్రక్రియలో వ్యక్తి, కుటుంబ వివరాలు సేకరించి సెల్ ఫోన్ యాప్‌లో పంచాయతీ సిబ్బంది నమోదు చేస్తారని, పెదపాడు మండలంలో 98శాతం కులగణన సర్వే పూర్తయ్యిందని అన్నారు. నమోదు కాబడిన కుటుంబ వివరాల ఖచ్చితత్వాన్ని పరిశీలిం చడానికి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో తాను క్షేత్రస్థాయి పరిశీలన చెప్పట్టడం జరిగిందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, వాలంటీరులు ఉన్నారు.

175 నియోజకవర్గాల్లో పోటీ

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం ఎన్జీవో హోమ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభ్యర్థిగా కొత్తపల్లి వెంకటేశ్వరరావు పేరును ఆయన ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కమ్మ,రెడ్డినాయకత్వంలో ఉన్నాయ న్నారు. 80శాతం ఉన్నబహుజన కులాలకు పాలనలో భాగస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలియ్య, షర్మిల, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభించిన నాయుడు

మొగల్తూరు,మేజర్‌న్యూస్ :మండలం లోని కొత్తోట గ్రామం వినాయకుడి గుడి వద్ద దాసాంజనేయ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ఎంపికైన ఎంతోమంది క్రీడాకారులుదేశ విదేశాల్లో భారతదేశ ప్రతిష్టను పెంచారనిఅన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులుగా వివిధ పోటీలలో గెలుపొంది పథకాలు తీసుకువచ్చారన్నారు. క్రీడల పట్ల యువత దృష్టి సారించాలని కొవ్వలి ఫౌండేషన్ సహకారం ఎప్పుడూ ఉంటుంది అన్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు టీ సతీష్, దాసరి శివ రామకృష్ణ, బి రాజ్ కుమార్,తదితరులు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడును పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కొంతసేపు నాయుడు క్రికెట్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కొవ్వలి అభిమానులుపాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలించిన గుడాల గోపి

పాలకొల్లు,మేజర్‌న్యూస్: స్థానిక ఏవిఎస్ఎన్ హెచ్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత లోపంతో పెడుతున్నారని ఫిర్యాదు రావడంతో పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు వెళ్లి భోజనాన్ని రుచి చూసి పరిశీలించారు, విద్యార్థిని విద్యార్థులకు పెట్టే భోజనాలు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని అన్నారు, విద్యార్థులతో మాట్లాడి ఏ విధమైన తేడా ఉన్నా తనకు ఫోన్ ద్వారా తెలిపితే వస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు, సివిల్ సప్లై డిటి ఐ తం సత్యనారాయణ, వైసిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఆడుదాం -ఆంధ్ర పోటీల్లో జిల్లా మొదటి స్థానంలో ఉంచాలి

– జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ,జెసి బి.లావణ్యవేణి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఆడుదాం–ఆంధ్ర క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అకాక్షించారు.బుధవారం స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లాస్థాయి ఆడుదాం–ఆంధ్ర క్రీడా పోటీలను జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జెసి బి.లావణ్యవేణి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఏలూరు జిల్లాను ఆడుదాం–ఆంధ్రలో మొదటిస్థానం సాధించడానికి క్రీడాకారులు కష్టంతో కాకుండా ఇష్టంతో ఆడాలని చెప్పారు.జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ క్రీడా రంగాన్ని ప్రోత్సహించే దిశలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని దీనికి జిల్లాలో విద్యార్థులు మంచి స్పూర్తిని ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ జాతీయ జెండాను ఆడుదాం–ఆంధ్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మహిళల వాలీబాల్ క్రీడను జాయింట్ కలెక్టర్, చైర్ పర్సన్ ఆడి ప్రారంభించారు.జిల్లాస్థాయి పోటీల్లో క్రికెట్ (పురుషులు), పోలవరం, కైకలూరు,నూజివీడు,దెందులూరు అలాగే క్రికెట్ మహిళలు (ఉంగుటూరు, చింతలపూడి), కో–కో(పురషులు) నూజివీడు, చింతల పూడి,ఉంగుటూరు,పోలవరం,కో–కో(మహిళలు) పోలవరం, ఏలూరు, నూజివీడు,ఉంగుటూరు, కబాడీ(పురుషులు) పోలవరం, దెందులూరు, ఏలూరు, నూజివీడు, కబాడీ(మహిళలు) ఏలూరు, నూజివీడు, కైకలూరు, పోలవరం, బాలీబాల్(పురుషులు) చింతలపూడి, దెందు లూరు, నూజివీడు, ఉంగుటూరు –వాలీబాల్(మహిళలు) దెందులూరు–ఉంగుటూరు–ఏలూరు–కైకలూరు, బ్యాడ్మింటెన్ అన్ని నియోజకవర్గాల క్రీడాకారులు క్రీడా పోటీల్లో పాల్గొంటారు.

కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ,ఆర్డిఓఎన్.ఎస్.కె. ఖాజావలి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి,డిపిఓ టి.శ్రీనివాస విశ్వనాథ్, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, స్పోర్ట్స్ అంబాసిడర్స్ మురళి, ప్రసాద్, అసోషియేషన్ సెక్రటరీలు శ్రీనివాస్,రాజు,డిఎస్‌డిఓ శ్రీనివాసరావు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్‌న్యూస్:ఏలూరు జిల్లాకు చెందిన ఎన్నికల సామాగ్రి భద్రపరిచే గోదాంను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీచేసే ప్రక్రియలో బాగంగా సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.బుదవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నున్న ఈవిఎం యంత్రాలు,వివిప్యాట్ భద్రపరిచే గోదాంను సందర్శించి గోదాముకు వేసిన సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవిఎం,వివిప్యాట్ గోదాంను క్షుణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

దెందులూరు నియోజకవర్గంలో వైసీపీ ఆరాచకం

జనసేన నేత రెడ్డి అప్పల నాయుడు ధ్వజం

ఏలూరు కార్పోరేషన్,మేజర్‌న్యూస్:దెందులూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ పసుమర్తి మధు,తాట సత్యనారాయణ,రాజేష్ లను ఆయుష్ హాస్పిటల్‌లో బుధవారం జనసేన ఇన్‌చార్జ్ రెడ్డి అప్పల నాయుడు పరామర్శించారు.సంబంధిత వైద్యులతో మెరుగైన వైద్యం అందించాలనికోరారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో పెదవేగిలో జరుగుతున్న అక్రమ పోలవరం కుడి కాలువ గ్రావెల్ తవ్వకాల్ని అడ్డుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పైన వైఎస్ఆర్‌సిపి గుండాలు అతిదారుణంగా దాడి చేయడం అమానుషమని, ఇటువంటి ఘటనలు ఈ జిల్లాలోనే ఎప్పుడూ జరగలేదని,ఈ రోజున వైసీపీ ప్రభుత్వం కడప పులివెందుల ఫ్యాక్షనిస్టుని దెందులూరులో అమలు చేస్తున్నారని రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు.జనసేన పార్టీ నుండి ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇలాంటి సంస్కృతికి స్వస్తి పలకాలని, వ్యవస్థను సరైన మార్గంలో నడిపించాలని,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు దండుకునే ప్రక్రియను మానుకోవాలని జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నామని పేర్కొన్నారు.

'సిద్ధం' ఏలూరు సభను విజయవంతం చేయండి

ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న

భీమవరం, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ఉత్తరాంధ్రలో లక్షలాది మందితో సిద్ధం మహాసభతో ఎన్నికల శంఖారావం పూరించడం జరిగిందని, ఫిబ్రవరి 3వ తేదీన ఏలూరు జిల్లా దెందులూరులో సిద్ధం మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సభను విజయవంతం చేయాలని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న పిలుపునిచ్చారు. భీమవరం సివిల్ సప్లై విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు సాల అశోక్ నివాసంలో బుధవారం మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెంద్ర వీరన్న మాట్లాడుతూ సిద్ధం మహాసభను విజయవంతం చేయాలని కోరారు.లిపేద బడుగు బలహీన వర్గాలను ఆదుకున్న ప్రభుత్వం సీఎం జగన్ ప్రభుత్వం ఒకటేనని , పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా
అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం, ఇల్లు లేని పేదలకు పక్కా ఇల్లు కట్టించే కార్యక్రమం, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఆసరా వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా వారికి లక్షలాది రూపాయలు లబ్ధి చేకూరిందని అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా ఉండాలని ఆయన అన్నారు, తెలుగుదేశం , జనసేన, బిజెపి ,కాంగ్రెస్ పార్టీలు, మోసపూరితమైన హామీలు నమ్మవద్దని, వారు అమాయక ప్రజానీకాన్ని మోసం చేయటమే లక్ష్యంగా వారు కార్యచరణ చేపట్టారని, గతంలో ఎప్పుడు ఏ ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవని వీరన్న ఆరోపించారు.జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక సీఎం జగన్మోహన్ రెడ్డి ని దుమ్మెత్తి పోయటమే ప్రధాన ఎజెండాగా తీసుకున్నారని వివరించారు. ఫిబ్రవరి 3 తేదీ జరిగే సిద్ధం మహాసభను ప్రతి ఒక్క జగనన్న అభిమానులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

దుర్గారావు కుటుంబానికి న్యాయం చేయాలి

– అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవి



నర్సాపురం,మేజర్‌న్యూస్ : పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, విజయపురి సౌత్ పంచాయితీ, సాగర్ కుడి కాలువ వద్ద, వైసిపి నాయకుల దౌర్జన్యానికి బలై పోయిన చోడిపల్లి దుర్గారావు కుటుంబానికి న్యాయం చెయ్యాలని తెలుగుదేశం పార్టీ అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నడికుడిటి అర్జునరావు, కొక్కిలిగడ్డ రమేష్, మత్స్యకార కన్వీనర్ సింహాచలంలతో కలిసి పరామర్శించి, ఘటన జరిగిన తీరును తెలుసుకుని, తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందనిఅన్నారు. అనంతరంకొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, అర్జునరావు, రమేష్, సింహాచలం, పలువురు నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో వై.సి.పినాయకుల అకృత్యాలకు అంతే లేకుండా పోయియిందని అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల మద్దతు దారులను అధికార పార్టీ వైసి పి లోకి బలవంతంగా చేర్చుకునే క్రమంలో, పోలీసులు చోడిపల్లి దుర్గారావు(38) అనే వ్యక్తి ప్రాణాలు తీసుకునే పరిస్థితులు కల్పించారని అన్నారు. వై సి పి పాలనలో పోలీసు వ్యవస్థ తొత్తుగా మారిందని, పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని, రాష్ట్రంలో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి ఆదేశాలతోనే,పోలీసుల వేధింపుల వలన, చోడిపల్లి దుర్గారావు బలవన్మరణం పొందారని అన్నారు. సాధారణ మత్స్యకార కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో బి.సిలపై అక్రమ కేసులు బనాయించి, అన్నిరకాలుగా వేధిస్తుందని, వచ్చే ఎన్నికలలో వై ఎస్ ఆర్ పార్టీకి బి.సి లంతా ఏకమై తగిన బుద్ధి చెప్పకపోతే రాష్ట్రంలో బిసిలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి.సి. సెల్ కన్వీనర్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తరుపున పోరాడతామని కొప్పాడ రవి తెలిపారు.రాష్ట్రంలో న్యాయం జరగకపోతే గవర్నరును రాష్ట్రపతిని కూడా కలిసి ఈ సమస్యపై పోరాడతామని కొప్పాడ రవి తెలిపారు.అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ని కలిసి బాదితులకు న్యాయం జరిగే విషయంపై చర్చించగా, చోడిపల్లి దుర్గారావు కుటుంబానికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ద్వారా తెలుగుదేశం పార్టీ తరుపున కూడా దుర్గారావు కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మత్స్యకార కన్వీనర్ సింహాచలం, బెస్త కన్వీనర్ రాంప్రసాద్, అగ్నికుల క్షత్రియ ఒంగోలు జిల్లా కన్వీనర్ నాయుడు గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొక్కిలిగడ్డ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర గురుతరమైనది

ఏపీడబ్ల్యూజేఎఫ్ డైరీ అవిష్కరణ సభలో సిఐ రాజేష్

జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్ :సమాజంలో పాత్రికేయుల పాత్ర బాధ్యతాయుతమైందనిఅటువంటి వారిని సమిష్టిగా ముందుకు తీసుకు వెళ్లటంలో ఎపివర్కింగ్‌జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూ జేఎఫ్) గురుతరమైన పాత్ర పోషిస్తోందని జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ పెయ్యల రాజేష్ ప్రసంశించారు.బుధవారం ఇక్కడి ప్రియదర్శిని కళాశాలలోఫెడరేషన్ 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐరాజేష్,విద్యావేత్త డా.అలుగు ఆనంద శేఖర్‌ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కెవిస్ శంకర రావు అధ్యక్షతన జరిగిన డైరీ అవిష్కరణ సందర్భంగా అతిథులు జర్నలిస్టుల పాత్ర గురించిమాట్లాడారు. సిఐ రాజేష్ పాత్రికేయుల సంక్షేమానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో ప్రారంభం కానున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులకుహాజరయ్యేవారికిఆతిధ్యం ఇస్తానని ప్రకటించారు.మరో ముఖ్యమైన అతిధి డా.అలుగు ఆనంద శేఖర్‌ప్రభుత్వానికి ప్రజలకు వారధి వంటి మీడియాకు ఎంతో ప్రధాన్యం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టులు అందరికీ ఇంటిస్థలంఉచితంగాఇవ్వాలని కోరారు .పాత్రికేయుల అభ్యున్నతికి ఫెడరేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.సభాధ్యక్షుడు శంకరరావు అక్రిటిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం మూడు సెంట్ల ఇంటి స్టలం 40 శాతం రాయితీతో ఇస్తోందని అయితే అర్హులైన వారందరికీ ఉచితంగా మంజూరు చెయ్యాల్ని ప్రభుత్వాన్ని కోరారు.ఇళ్ల స్టులాలు అక్రిటిడేషన్ల విషయమై ఏపీడబ్ల్యూజేఎఫ్ రాజీ లేని పోరాటం చేసిందని గుర్తు చేశారు.కార్యక్రమంలోభాగంగాసిఐ రాజేష్,డా. అలుగు మున్సిపల్ కౌన్సిలర్ నేకూరి కిషోర్, న్యాయ వాది కిశోర్,విష్ణు,సీనియర్‌జర్నలిస్ట్‌కెవిరమణారావు,ఫెడరేషన్ ప్రతినిధులు,కలపాల శ్రీనివాస్, అచ్యుత సూర్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.మీడియా క్లబ్ అధ్యక్షుడు గొల్ల మందల శ్రీనివాస్ స్వాగతం పలుకగా కార్యదర్శి పిఎన్‌విరామారావు వందన సమర్పణ చేశారు.

పీఎం అవార్డు నామినేషన్లుకు సమాచారాన్ని సమర్పించాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం

భీమవరం,మేజర్‌న్యూస్ :స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రధానమంత్రి అవార్డ్స్ నామినేషన్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎక్సలెన్సీ సంబంధించి ప్రధానమంత్రి అవార్డ్స్ ('ది ప్రైమ్ మినిస్టర్స్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్') కొరకు నామినేషన్లు కోరడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, అన్ని జిల్లాలు ఈ ప్రధానమంత్రి అవార్డులకు పాల్గొంటాయన్నారు. పరిపాలనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాకు ప్రధానమంత్రి అవార్డును ప్రధానమంత్రి చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు.2023 సంవత్సరానికి ప్రధానమంత్రి అవార్డుల క్రింది ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో జిల్లా సమగ్ర అభివృద్ధికి పథకాల అమలులో పౌర సేవకుల సహకారాన్ని గుర్తించి అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఓ కె.శ్రీనివాసరావు, డీఈవో ఆర్. వెంకటరమణ, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ భాను నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, జిల్లా పరిశ్ర మల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి కృష్ణారెడ్డి, ఇంచార్జ్ మెప్మా పి.డి జి.పార్వతి, జిల్లా ఐసిడిసి అధికారి బి.సుజాత రాణి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్ వి ఎస్ వి ప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పెనుగొండ,మేజర్‌న్యూస్: మార్చి 1వ తేది నుండి ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం విద్యార్థలకు, 2వ తేది నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు థియరిపబ్లిక్‌పరీక్షలు ప్రారంభమవు తాయని, జనరల్ కోర్సులకు సంబంధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 11వ తేది నుండి ఫిబ్రవరి 20వ తేది వరకు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 5 వతేది నుండి ఫిబ్రవరి 20వ తేది వరకు జరుగుతాయని ఎస్వికెపి పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్యనారాయణ అన్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 2వ తేదిన నైతికత – మానవ విలువలు , 3 వ తేదిన పర్యావరణ విద్య పై పబ్లిక్ పరిక్షలు ఉ.10గం.ల నుండి మధ్యాహ్నం 1 గం. వరకు జరుతాయని అన్నారు. ఈ రెండు పరిక్షలు ప్రథమ సంవత్సరం విద్యార్థులు తప్పని సరిగా ఉత్తీర్ణత కావలెనని, ఈ రెండు అర్హత పరీక్షలు ఉత్తీర్ణత అయితేనే ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ జారీ చేస్తారని అన్నారు. కావున ప్రథమ సంవత్సరం ఇంటర్మిడెయెట్ చదిపే జనరల్, ఒకేషనల్ విద్యార్థులు తప్పని సరిగా ఈ విషయం గుర్తించి,ఆలస్యం కాకుండా పరీక్షకు సమయానికి హాజరుకావాలని తెలిపారు.

గతంలో ఇంటర్మిడియెట్ చదివి ఈ పరీక్షలు పాస్ కాని విద్యార్థులు కూడా ద్వితీయ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్‌లో ఈ పరిక్షలకు హాజరై ఉత్తీర్ణులు కావాలన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మండలంలోని మల్లవరం లంక గ్రామాలో బుధవారం నాడు రూ:3.40,కోట్లు తో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలు చేశారు.రూ:2.70 కోట్లతో నిర్మించిన మల్లవరం కొప్పర్రు వెలివెల ఆర్ అండ్ బి రోడ్డు, రూ: 15,లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, రూ:35, లక్షలు జేజేఎం నిధులతో నిర్మించిన రక్షితి మంచినీటి సరఫరా పైప్ లైన్ కు ప్రారంభోత్సవములు రూ:12 లక్షలతో చేపట్టే రక్షిత మంచినీటి సరఫరా పైపులైను పనులకు ముదునూరు ప్రసాద్ రాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమల్లవరం మీదుగా కొప్పరు వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డు 2.70 కోట్లు రైతులకు ఉపయోగపడేలా 15 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు రూ :12 లక్షలు మల్లవరం లంక పంచాయతీ వద్ద రూ 12 .80 లక్షలతో చేపట్టే రక్షిత మంచినీటి పథకం పైపులైను జలజీవన్ మిషన్ నిధులు రూ: 65 లక్షలు రూపాయలు రక్షిత మంచినీరు నిమిత్తం మంజూరు చేయగా గతంలో 35 లక్షలు మొదటి దఫాగా ఇవ్వటం జరిగిందని పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పైపులు ద్వారా వచ్చే త్రాగునీరు బాగోవట్లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వారి కోరిక మేరకు రూ:15 లక్షలు ఫిల్టర్ ఫిల్టర్ బెడ్ప పనులకు మరో రూ: 13 లక్షలు అదనపు పైపులైన్ల నిర్మాణమునకు నిధులు మంజూరు చేసి టెండర్ల పిలిచి పనులు మొదలు పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గ్రామమునకు సంబంధించి లిఖితపూడి నుంచి మల్లవరం లంక వరకు రూ: 2 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణము పూర్తి చేసేమన్నారు. గ్రామంలో ఉన్న అన్ని మౌలిక సదుపాయాలు రోడ్లు అంగన్వాడి భవనము ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవరం లంక గ్రామంలో లింక్ రోడ్డు గా ఉన్న వెలి వెలి, లిఖితపూడి ,మల్లవరం ,నుండి కొప్పరు ,వెళ్లే రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో చాలా రోడ్లు పనులు మొదలుపెట్టి కొన్ని రోడ్లు పూర్తి చేసుకున్నామని, కొన్ని ప్రగతిలో ఉన్నాయని, కొన్ని పనులు మొదలు పెట్టవలసి ఉన్నాయని ఆయన అన్నారు. ఈ పనులన్నీ వేగవంతం చేసి ఈ ప్రభుత్వం ఇచ్చిన నిధులను పూర్తిగా సద్వినియోగం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మై లా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, జిల్లా డిసిసిబి డైరెక్టర్ జాన్ కెనడీ, గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ ఇంజేటి మేరీ రత్నం, దొంగ మురళీకృష్ణ, చిన్నమిల్లి చందు, పులకండ రామకృష్ణ పొలి శెట్టి గోపీనాథ్, మైలా బత్తుల శ్రీను, తిరుమని కృష్ణంరాజు, పాల రాంబాబు, మేడిది ప్రభాకర్, తణుకుల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టీలో చేరిన 50 మంది వైసీపీ నాయకులు

పెంటపాడు, మేజర్‌న్యూస్ : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) నాయకత్వంలో పెంటపాడు మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు అధ్యక్షతన పెంటపాడు మండలం, ఆకుతీగపాడు గ్రామం శివారు రావిగుంటలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వైకాపా నుంచి తెదేపాలోకి చేరారు. ఈ కార్యక్రమం లో నాయకులు దాసరి అప్పన్న, పాతూరి రాంప్రసాద్, బుద్ధన ధనరాజ్, కొల్లూరి నాగరాజు, పడాల ఉమాశంకర్, పీతల సత్యనారాయణ చెప్పుల వాసు, కొండపల్లి శ్రీను, అచ్యుత సత్యనారాయణ గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.